17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 5 ఏప్రిల్ 2024 పేజీలు 9

# కారు దిగి హస్తం గూటికి

## చేరిన మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి

### పార్టీ మార్పు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కొరకే అంటున్న మేయర్



**నిజాంపేట్ మేజర్ న్యూస్ :**

నిజా ంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృాఎద్ధిని కొనసాగించుట కొరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసి వారి సమక్షంలో, మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, ఊటుకూర్ సురేష్ రెడ్డి,

మిగతా 2లో

రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా

# పని చేయాలి

### ఫతేనగర్ డివిజన్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి మేజర్ న్యూస్, రానన్న పార్లమెంటు ఎన్నికలలో మల్కాజ్గిరి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాష్ణారావు అన్నారు.గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా ఫతేనగర్ డివిజన్లోని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి ని పరిచయం చేస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో బిఆర్ఎస్ ఎంపీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

మిగతా 2లో

# నిస్వార్థ నేత మన నరేంద్ర మోడీ

- కుటుంబంలోని ప్రజా నాయకుడు మన మోడీ
- కేంద్రం నిధులతోనే రాష్ట్రం పోషణ : కొండా

హైదరాబాద్,,మేజర్న్యూస్ నిస్వార్థంతో నరేంద్ర మోదీ దేశ సేవ చేస్తున్నారన్నారు చేవెళ్ల లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. తాండూరు నియోజకవర్గం పెద్దముల్ మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది. యాత్రలో భాగంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంతాపూర్, కందవెల్లి, ఘాజీపూర్, గొట్లపల్లి, గింగుర్తి, అడికిచెర్ల, తట్టిపల్లి, నాగులపల్లి, గోపాల్ పూర్, పెద్దముల్, మద్రిపల్లి గ్రామాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ దేశ ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా కృాఎషి చేస్తున్నారన్నారు. స్వార్థ రాజకీయాల నుంచి దేశాన్ని

మిగతా 2లో



## జిల్లాలో ఇప్పటి వరకు

# రూ.5,31,61,970/- నగదు సీజ్

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృాఎందాల ద్వారా గడిచిన 24 గంటల్లో రూ. 27,12,390/- నగదు, 8,23,500/- రూపాయల విలువ గల ఇతర విలువైన వస్తువులను,155.90 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. నగదు, ఇతర వస్తువుల పై 12 పిర్యాదులు రాగా వాటిని పరిశీలించి

మిగతా 2లో

# సేవ చేయడం కర్తవ్యంగా భావించాలి

- విహెచ్‌పి జాతీయ సహ సంఘటన కార్యదర్శి వినాయకరావు దేశ్ పాండే.
- ప్రతి హిందువుకు విహెచ్‌పి అండ
- ప్రతి హిందువు విశ్వహిందూ పరిషత్‌కు ఆత్మబంధువే..!
- విశ్వహిందూ పరిషత్ ఉన్నంతవరకు సమాజంలో ఏ హిందువూ అనాథ కాలేడు..!
- కరుణ శ్రీ సేవా సమితి రజోత్సవాల సందర్భంగా భవనం మూడవ అంతస్తు ప్రారంభం
- దాతల సహకారంతోనే కరుణశ్రీ సేవలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సేవ చేయడం అంటే జాలి చూపడం.. దయ చూపడం.. ముష్టి వేయడం కాదు.. సేవ అనేది కర్తవ్యంగా భావించాలి అని విశ్వహిందూ పరిషత్ కేంద్రీయ సహ సంఘటన మంత్రి శ్రీ వినాయకరావు దేశ్ పాండే అన్నారు. తమ రక్తసంబంధీకులకు ఏ విధమైన సేవ చేస్తామో.. ఆపద కాలంలో ఏ విధంగా అండగా నిలుస్తామో.. సమాజంలోని దీనుల విషయంలో కూడా అదే విధమైన ప్రేమ చూపాలని పేర్కొన్నారు. కరుణ శ్రీ సేవాసమితి 25వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం సైదాబాద్ లోగల కరుణ శ్రీ సేవా సమితి ఆశ్రమాన్ని వినాయకరావు దేశ్ పాండే సందర్శించారు. కరుణ శ్రీ సేవా సమితి అనే స్వచ్ఛంద సంస్థను 1995లో స్థాపించారని.. నేడు అది 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన స్వచ్ఛంద సేవా సంస్థ మూడవ అంతస్తు భవనం, ఆపై పెంట్ హౌస్ తో పాటు, సోలార్ ప్రాజెక్టును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో హోమం నిర్వహించి పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశానికి కరుణ శ్రీ సేవా సమితి అధ్యక్షులు ఆచార్య కడారి సత్యమూర్తి అధ్యక్షత వహించారు. విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ క్షేత్ర సంఘటన కార్యదర్శి శ్రీ సత్యం జి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ భోజనం పల్లి నరసింహమూర్తి , రాష్ట్ర కార్యదర్శి శ్రీ శాలివాహన పండరినాథ్ , క్షేత్ర సేవ ప్రముఖ్ శ్రీ బండారి రమేష్ , ప్రాంత సేవా ప్రముఖ్ శ్రీ రాజేందర్ రెడ్డి , కరుణ శ్రీ సేవా సమితి కార్యదర్శి శ్రీ పుప్పాల వెంకటేశ్వర్ రావు సభా ప్రారంభంలో సరస్వతీ మాత, భరతమాత చిత్రపటాలకు పూజ చేశారు. ఈ సందర్భంగా వినాయక రావు దేశ్ పాండే మాట్లాడుతూ.. సమాజంలోని ప్రతి హిందువు తమ ఆత్మబంధువు అనే భావనతో 1964లో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించిందని చెప్పారు. సమాజంలోని ఏ హిందువు కూడా అనాథ కాదని, ప్రతి హిందువుకూ విశ్వహిందూ పరిషత్ ఆత్మబంధువు అని ఆయన చెప్పారు. సృాఎష్టిలోని హిందువులంతా ఒకే కుటుంబమని, వారంతా విశ్వహిందూ పరిషత్ బంధువులని స్పష్టం చేశారు. విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా 6వేల సేవ ప్రకల్పాల ద్వారా సమాజానికి సేవ చేస్తుందన్నారు. ఆకలిగా ఉన్నప్పుడు భోజనం పెట్టి, బాధగా ఉన్నప్పుడు కళ్ళు తుడిచి పంపడం సేవ కాదన్నారు. విద్యా బోధన, ఉద్యోగ కల్పన, ఉపాధి అవకాశాల పై అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించడం, కుట్టు పనులు నేర్పించడం, డ్రైవింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, జూట్ బ్యాగు తయారీ వంటి అనేక స్వయం ఉపాధి కల్పన కేంద్రాలు నిర్వహిస్తూ సమాజానికి చేదోడువాదోడుగా విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా 80 శాతం ఎస్సీ ,ఎస్టీ ,గిరిజన, వనజాతి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిని చైతన్యం చేస్తుందన్నారు. కొండ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో విద్య నేర్పితే మతమార్పిడి ఆగిపోతుందని.. క్రైస్తవ మిషనరీల ఆగడాలకు అడ్డుకట్టపడుతుందన్నారు. సమాజంలోని వైపరీత్యాల వల్ల రకరకాల కారణాలవల్ల తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను చేరదీసి ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు విశ్వహిందూ పరిషత్ దేశవ్యాప్తంగా లక్షలాది గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ హిందూ సమాజానికి అండగా నిలుస్తుందని ఉదాహరణలతో సహా వివరించారు. ఈశాన్య రాష్ట్రాలతో సహా గోవా రాష్ట్రాల్లో విశ్వహిందూ పరిషత్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో క్రైస్తవ మిషనరీల మత మార్పిడి చాలావరకు ఆగిపోయిందని చెప్పారు. విశ్వహిందూ పరిషత్ సేవ ప్రకల్పాల ద్వారా చదువుకున్న వేలాది మంది యువకులు ప్రయోజకులయ్యారని పేర్కొన్నారు.డాక్టర్లు, ఇంజనీర్లు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, చివరకు ఉత్తర్రపదేశ్ ,మహారాష్ట్ర క రాష్ట్రాల్లో మంత్రులుగా, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా గెలిచి సమాజ సేవలో తరిస్తున్నారని వివరించారు. గోవా రాష్ట్రంలో మాతృా ఎమయి పేరుతో కొనసాగుతున్న సేవా సంస్థ రాష్ట్రపతి అవార్డు కూడా అందుకున్నదని గుర్తు చేశారు. సమాజంలోని ప్రతి హిందువులకు విశ్వహిందూ పరిషత్ అండగా ఉంటుందన్నారు. భాగ్యనగర్ లో కూడా నిరుపేద కాలనీలు, వెనుకబడిన ప్రజల చేయూత కోసం విశ్వహిందూ పరిషత్ సేవ ప్రకల్పాలు పనిచేస్తున్నాయన్నారు. దేశవ్యాప్తంగా 160 ఎస్సీ ఎస్టీ హాస్టల్స్, 33 బాల కళ్యాణ్ కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో 500 కు పైగా పాఠశాలలు, 1600కు పైగా వైద్య కేంద్రాలు, 900 సంస్కార శాలలు, 400 శిక్షణ కేంద్రాలు విహెచ్ పి ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని వినాయక్ రావు జి చెప్పారు.అంతకుముందు కరుణశ్రీ సేవాసమితి కార్యదర్శి శ్రీ పుప్పాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... సంస్థ నివేదిక వివరించారు. విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి సందర్భంగా భవనం మూడవ వంతస్తు నిర్మించుకోవడం సంతోషకరమని, అందుకు దాతలకు కృా ఎతజ్ఞతలు తెలిపారు. సత్యమూర్తి మాట్లాడుతూ... 1995లో విశ్వహిందూ పరిషత్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు దివంగత మాణిక్య చారి గారు కరుణ శ్రీ సేవా సమితి నీ ప్రారంభించారని.. అప్పుడు కేవలం ఐదుగురు విద్యార్థులతో ఆశ్రమం ప్రారంభమైందని.. నేడు 40 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుతున్నారని చెప్పారు. ఎటువంటి ప్రభుత్వ సహకారం లేకుండా సమాజంలోని ఉదార భావం గల దాతల విరాళాలతో తాము విద్యార్థులను తీర్చి దిద్దుతున్నామని వివరించారు. కార్యక్రమంలో కరుణ శ్రీ సేవా సమితి కోశాధికారి రాజపేట సత్యనారాయణ, గుర్రం సుదర్శన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు జగదీశ్వర్ , రాజేశ్వర్ రెడ్డి, పగుడకుల బాలస్వామి, కుమారస్వామి, శివ రాములు, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇప్పటి వరకు రూ.5,31,61,970/- నగదు సీజ్

**మొదటి పేజి తరువాయి :**పరిష్కరించినట్లు, 6 ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 55 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు.జిల్లాలో ఇప్పటి వరకు 5 కోట్ల 31 లక్షల 61 వేల 970/- రూపాయల నగదు, ఒక కోటి 72 లక్షల 46 వేల 788/- రూపాయల విలువ గల ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. 19,179.81 లీటర్ల మద్యం పట్టుకుని 133 కేసులు నమోదు చేసి 132 మందిని అరెస్ట్ చేశామని, 2324 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృాఎందాల ద్వారా 2,72,81,100/- రూపాయలు, పోలీస్ శాఖ ద్వారా రూ. 2,43,01,180/- లు, ఎస్ ఎస్ టీ బృాఎందాల ద్వారా 15 లక్షల 79 వేల 690 రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి టి. పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్ వారాసిగూడలోని షాబాద్ గూడ కౌసల్ నాన్ మహల్ ప్రాంతంలో మైనారిటీ నాయకులు మహమ్మద్ లైక్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రాబాద్ బి.ఆర్ .ఎస్. పార్టీ ఎం.పి. అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సామల హేమ, యువజన విభాగం రాష్ట్ర నాయకుడు రామేశ్వర్ గౌడ్, మైనారిటీ నాయకులు కరీం, పాషా ఖాద్రి, ఖదీర్, గౌస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



# కారు దిగి హస్తం గూటికి

## చేరిన మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



**మొదటి పేజి తరువాయి :**రాజేశ్వరీ చౌదరీ, వెంగయ్య చౌదరీ, గంగెయ్యల శ్రీనివాస్ యాదవ్, ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, ఆవుల జగదీష్ యాదవ్, కో ఆప్షన్ సభ్యురాలు వాణి స్టీఫెన్ పాల్, యువ నాయకులు కోలన్ అభిషేక్ రెడ్డి, మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, సీనియర్ నాయకులు తలారి సాయి ముదిరాజ్, మహేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాగ మల్లేష్, సురేందర్, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, టీపీసీసీ జెనరల్ సెక్రెటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి, నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ నేత మన నరేంద్ర మోడీ

**మొదటి పేజి తరువాయి :**కాపాడడానికి నరేంద్రమోదీ కుటుంబాన్ని కూడా వదులుకొని పని చేస్తున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిందని ఆయన తెలిపారు. ఖజానాలో డబ్బులు లేవంటున్న కాంగ్రెస్ నాయకులు.. ఎవరిని మోసం చేసేందుకు ఆరు గ్యారెంటీలను ముందుకు తీసుకొచ్చారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రాన్ని నడిపిన, నడిపిస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఆ విషయం ప్రజలకు తెలియకుండా మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమతమ గ్రామాల్లోని మౌలిక వసతుల సమస్యలను కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృా ఎష్టికి తీసుకొచ్చారు. వాటన్నింటినీ సావధానంగా విన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి.. తాను ఎంపీగా గెలవగానే పనులను ప్రారంభిస్తానని మాటిచ్చారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవీరెడ్డి, నాయకులు భద్రేశ్వర్, లలిత, అమర్ నాథ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు సూర్యకాంత్, పాండు, శ్రీను, కాశీ, ప్రభునాథ్, తులసీ, జనార్దన్, అరవింద్ పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి



**మొదటి పేజి తరువాయి :**ఎన్నోవేల కోట్ల రూపాయలతో బిఆర్ఎస్ పార్టీ హయంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కూకట్ పల్లి నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టారని గుర్తు చేశారు. శాంతిభద్రతలు విషయంలో అత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ కంట్రోల్ రూమ్, ఎక్కడికి అక్కడ ఫ్లైఓవర్లు, భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ తో పాటు సిసి రోడ్లు, పార్కులు ఇంకా ఎంతో అభివృాఎద్ధి చేశారని అన్నారు. అంతేకాకుండా మురుగునీటి వ్యవస్థను శుద్ధి చేయడానికి ఎస్ టి పి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఇందుకు నిదర్శనమే ఫతేనగర్ లో నిర్మించిన ఎస్టిపి ప్లాంటును చూస్తే అభివృా ఎద్ధికి ఆ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంత కృాఎషి చేశారో అర్థం అవుతుందని అన్నారు. చేసిన అభివృాఎద్ధికి మనం ఓట్లు వేసి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి అత్యధిక మెజారిటీ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్.. నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

## బీజేపీ పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుంది: వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఓబీసీ నాయకులు రామ్మోహన్ కుమారుడు నిన్న సాయంత్రం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడిన పవన్ ను కూకట్ పల్లిలోని ఒమిని ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ కు అందుతున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు సూచించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల కుటుంబానికి బీజేపీ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

## సీనియర్ జర్నలిస్టు రవీందర్ రావు మృతికి సంతాపం ప్రకటించిన సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు



నల్లకుంట, మేజర్ న్యూస్: అంబరపేట నియోజకవర్గంకు చెందిన సీనియర్ జర్నలిస్టు బైరిశెట్టి రవీందర్ రావు మృాతికి సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు ఒక్క ప్రకటనలో సంతాపం ప్రకటించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.జర్నలిస్టుల నాయకునిగా పాత్రికేయులకు, పాత్రికేయునిగా ప్రజలకు రవీందర్ రావు చేసిన సేవలకు కీర్తించారు.

## పద్మారావు గౌడ్ ప్రజల మనిషి



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ నేత, సికింద్రాబాద్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ మాస్ లీడర్ అని ప్రజలమనిషి అని కేసీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు రాంప్రతాప్‌రాయ్ శ్రీవాత్సవ్ పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ సీఎం కేసీఆర్‌కు విధేయుడు, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండే నేత పద్మారావు గౌడ్‌అని ,నిక్కార్సైన తెలంగాణ ఉద్యమనేత పద్మారావు గౌడ్ విజయం తథ్యమని, నిజాయితీపరుడు, మానవతావాది పద్మారావుగౌడ్ అని రాంప్రతాప్‌రాయ్ శ్రీవాత్సవ్ కాయత్స ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమన్వయ సమావేశం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశం నేడు శుక్రవారం ఉదయం 10గంటలకు హెరిటేజ్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకర్గంలో పద్మారావు గౌడ్ విజయం తథ్యమని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు.

# 30 ప్రభుత్వ పాఠశాలల్లో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్స్ ప్రారంభం





హైదరాబాద్, మేజర్‌న్యూస్: యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ లాభాపేక్షలేని వాలంటీర్ నేతృత్వంలోని సంస్థ, గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ భాగస్వామ్యంతో భారతదేశం 30 ప్రభుత్వ పాఠశాలల్లో రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌ల ప్రారంభోత్సవాన్ని ప్రకటించింది. హైదరాబాద్‌లో ఇది భారతదేశం యొక్క విస్తృత శక్తి పరివర్తన కార్యక్రమంలో భాగం, ఈ పాఠశాలల్లో స్వచ్ఛమైన ఇంధన వినియోగాన్ని పెంచుతుంది.

గురువారం గోల్కొండ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల 2వ లాన్సర్స్‌లో ప్రారంభోత్సవం జరిగింది. గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ ఇండియా ఎండి, హెడ్ మమతా మాదిరెడ్డి ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అడ్మినిస్ట్రేషన్, హెచ్ఎస్‌బిసి గ్లోబల్ సర్వీస్ సెంటర్స్, ఇండియా, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ నుండి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కొత్త సోలార్ పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ యూనిట్లు కార్బన్ ఉద్గారాలను తగ్గించడం మరియు పర్యావరణ సారథ్యం పట్ల యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ యొక్క నిబద్ధతకు ప్రతీక. ఇండియా మద్దతుతో ఈ కార్యక్రమం హైదరాబాద్‌కు మించి తెలంగాణ మరియు కర్ణాటకలో మొత్తం 65 ప్రభుత్వ పాఠశాలలు, 6 ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను కవర్ చేస్తుంది. సంయుక్త మౌలిక సదుపాయాలు మొత్తం 298 కిలోవాట్ల సౌరశక్తిని ఉత్పత్తి చేస్తాయి, జాతీయ, ప్రపంచ ఇంధన మిశ్రమంలో పునరుత్పాదక శక్తి యొక్క వాటా, ఇంధన సామర్థ్యంలో ప్రపంచ రేటు మెరుగుదలలో గణనీయమైన స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు దోహదం చేస్తుంది. ఈకార్యక్రమంలో మమతా మాదిరెడ్డి, గ్లోబల్ సర్వీస్ సెంటర్స్ ఇండియా హెడ్ మాట్లాడుతూ మేము నికర జీరో ఆర్థిక వ్యవస్థకు మారడానికి, మేము నివసిస్తున్న కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము. ఈ చొరవ అనేక దశల్లో ఒకటి. వాతావరణ మార్పు పరిష్కారాలను వేగవంతం చేసే ఆ నిబద్ధతను నెరవేర్చండి. ఈ ప్రాజెక్ట్ గ్రీన్ ఎనర్జీ పరివర్తనకు మద్దతు ఇవ్వడమే కాకుండా హైదరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలకు పునరుత్పాదక శక్తిని అందించడం ద్వారా సమాజంపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుందని తెలుసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సిఇఒ రేఖా శ్రీనివాసన్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్‌కు క్లైమేట్ యాక్షన్ ప్రధాన ఫోకస్. సోలార్ వంటి సాంప్రదాయేతర ఇంధన వనరులకు సమాజాలు మారడంలో సహాయపడే సుస్థిరత ప్రాజెక్టులు ఒక ముఖ్యమైన లక్ష్యం. ఈ లక్ష్యం వైపు వెళ్లేందుకు, పర్యావరణ సుస్థిరతకు సానుకూలంగా సహకరించడంలో సహాయపడే వంటి కార్పొరేట్ భాగస్వాములను అభినందించారు.

## బూత్ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి : రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదీ శుక్రవారం కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించబోతున్న బూత్ స్థాయి, ఆపై స్థాయి నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు తప్పక పాల్గొనాలని సూచించారు. నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చా నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## బయో క్లబ్ సోడాస్ ప్రపంచంలోని మొట్టమొదటి భారతీయ తయారీ డ్రింక్స్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: దేశీయంగా చేసిన బయో బెవరేజెస్ శ్రేణిని బయో ఇండియా సంస్థ అధికారికంగా హైదరాబాద్ మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించింది. బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో బయో బెవరేజెస్ ఆవిష్కర్త డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ మాట్లాడుతూ, తమ ఉత్పత్తులు సింథటిక్ రుచులు, రంగులు లేని సహజ సుగంధాలతో ఉంటాయని, సాంప్రదాయ ఉత్పత్తులతో పోలిస్తే అదే శాతంలో మత్తు ప్రభావాలను అందిస్తాయన్నారు. రెండు దశాబ్దాల నైపుణ్యం అర్ అండ్ డీ నుండి వీటిని కానుకొన్నామని, డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ వివరించారు. బయో బెవరేజెస్ యొక్క ఫ్రాంచైజీ అయిన వి.ఎస్.ఎస్ బెవరేజెస్ ద్వారా బయో బెవరేజెస్ ఉత్పత్తులను తెలంగాణలో తయారు చేసి విక్రయిస్తున్నారు. టుడే'స్ స్పెషల్ బయో విస్కీ, డైలీస్ స్పెషల్ బయో బ్రాందీ మరియు వైల్డ్ ఫాక్స్ విస్కీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉన్న బ్రాండ్లు. బయో బెవరేజెస్ ఏ సింథటిక్ రుచులు మరియు రంగులను ఉపయోగించకుండా ఉత్తమ బొటానికల్స్, హై క్వాలిటీ స్పిరిట్స్, మాల్ట్ మరియు బయో ఆల్కలాయిడ్స్తో తయారుచేయబడ్డాయి. నేను ప్రపంచంలో వినియోగదారుల ఎంపికను దృాఎష్టిలో ఉంచుకుని మొదటిసారిగా బయో లిక్కర్ ను అభివృాఎద్ధి చేసాను, అని డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ వివరించారు.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి ఉత్తమ వైద్యుడు మరియు వృాఎక్షశాస్త్రజ్ఞుడు, ఇందిరాగాంధీ ప్రియదర్శిని ప్రెసిడెంట్ అవార్డు తో సత్కరించబడిన డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ మాట్లాడుతూ, మద్యపాన సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులను తాను తరచుగా చూస్తుంటానని, మరియు బయో బ్రాండ్స్ ను రూపొందించడానికి అమెరికా మరియు వివిధ దేశాలలో ఎన్నో సంవత్సరాలు రిసెర్చ్ చేసి, అమెరికా లో ఫెడరల్ గవర్నమెంట్ చే అప్రూవల్ పొంది బయో బెవరేజెస్ ని కనిపెట్టడం లో విజయం సాధించామని అన్నారు. మన భారత దేశం లో వివిధ రాష్ట్రాల్లో బయో బెవరేజెస్ కస్టమర్లకి అందుబాటులో ఉన్నాయని డాక్టర్ శ్రీనివాస్ అమర్నాథ్ తెలిపారు.తెలంగాణ ఫ్రాంచైజీ వి.ఎస్.ఎస్ బెవరేజెస్ యొక్క ఆపరేషన్స్ మేనేజర్ శ్రీ ప్రదీప్ మాట్లాడుతూ, వివిధ రకాల బ్రాండ్లకు వినియోగదారులు ప్రాధాన్యతనిస్తూ అత్యంత వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న మార్కెట్లలో తెలంగాణ ఒకటి. వినియోగదారుల ప్రాధాన్యతలను దృాఎష్టిలో ఉంచుకుని, మేము మా మొట్టమొదటి బయో బెవరేజెస్ శ్రేణి ఉత్పత్తులను పరిచయం చేసాము, తెలంగాణ మాకు కీలకమైన మార్కెట్గా ఉన్నందున, ఈ అద్భుతమైన ఆవిష్కరణను తెలంగాణ కు అందించడానికి మేము చాలా సంతోషిస్తున్నాము. అని ఆయన వివరించారు. సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీనివాస రాయలు మాట్లాడుతూ.. ఇటీవల యూఎస్లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో బయో బెవరేజెస్ ప్రశంసలు అందుకున్నాయన్నారు. పరిశోధన, అభివృాఎద్ధి, మార్కెటింగ్లో గణనీయమైన పెట్టుబడులు పెట్టడం, ప్రపంచవ్యాప్తంగా పరిశోధన మరియు అభివృాఎద్ధి కోసం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్టు ఆయన వివరించారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE-CUM- VII ADDL M.M.RANGAREDDY DISTRICT AT HAYATHNAGAR**

O.S.No. 193 of 2024

Between:
1. Smt. Appam Lalitha
2. Smt.Samala Chandrakala
3. Sri. Devendra Kumar … Plaintiffs

And

1. All concerned
2. Sri.Ravi Kiran Kale ... Defendants

To:
1. All concerned

The plaintiffs have filed the above suit to declare them as the legal heirs of deceased RAMESH BHAI @ LT. APPAM RAMESH RAO.to enjoy the suit schedule property i.e Allthe open plot bearing No. 60 admeasuring 250 Sq.yards equivalent to 209 Sq.meters in Sy.No. 387, 388, 390, 391 & 213 situated at Pasmamla Village and Grampanchayath, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District, under the jurisdiction of Sub Registrar, Pedda Amberpet, Ranga Reddy District (Telangana), the case is posted to 12-04-2024 at 10.30 a.m. in the above said court, if any person or persons having any objection, they may appear before the above said court and file objections, if any, otherwise, the matter will be decided on merits by the above said Hon'ble Court.

( BY ORDER OF THE COURT)

**K.SAI ANIRUDH REDDY**
ADVOCATE
H.NO.3-12-74/16, Vijaya Nilayam,
Behind Karur Vyasa Bank, G.S.I. Post,
L.B.Nagar, Hyderabad-500068.

## వాల్వులు మార్పిడి చేసి ప్రాణాలు కాపాడిన

# కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రి వైద్యులు

### 25 ఏళ్ల యువతికి 9 గంటల పాటు శస్త్రచికిత్స



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మన శరీర అవయవాల్లో అన్నింటికంటే ముఖ్యమైనది గుండె. దానికి ఏ చిన్న కష్టం వచ్చినా తట్టుకోలేము. అలాంటిది అందులో ఉండే నాలుగు ప్రధానమైన వాల్వులలో మూడింటిని మార్చాల్సిన పరిస్థితి వస్తే!! అప్పుడు చికిత్స చేయడానికి అసాధారణ నైపుణ్యంతో పాటు నిబద్ధత కూడా అవసరం. 25 ఏళ్ల యువతికి ఇలాంటి సమస్యే తలెత్తినప్పుడు కొండాపూర్లోని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు ఇలాంటి నైపుణ్యం, నిబద్ధతతో శస్త్రచికిత్స చేసి ఆమె ప్రాణాలు కాపాడారు. మియాపూర్ ప్రాంతానికి చెందిన మీనా అనే ఈ యువతికి విపరీతంగా ఆయాసం వస్తూ.. గట్టిగా నాలుగు అడుగులు కూడా వేయలేకపోయేవారు. దాంతో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో చూపించారు. ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలన్నీ చేయగా, ఆమె గుండెలోని మూడు ప్రధాన వాల్వులు.. మైట్రల్, ట్రైకుస్పిడ్, అయోటిక్ వాల్వులలో తీవ్రంగా లీకేజి ఉందని, అది ఆమె ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని గుర్తించారు. మీనాకు 16 ఏళ్ల వయసులో ఒకసారి మైట్రల్ వాల్వ్ మార్చాల్సి వచ్చింది. అప్పట్లో ఒక టిష్యూ వాల్వును అమర్చారు. దాంతోపాటు ఒక రింగు సాయంతో ట్రైకుస్పిడ్ వాల్వుకు మరమ్మతులు చేశారు. అయితే టిష్యూ వాల్వులు చాలా త్వరగా పాడైపోతాయి. దానివల్ల మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. దాంతో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలోని చీఫ్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ నిసర్గ బృందం ఈ సంక్లిష్ట సమస్యకు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించింది. మొత్తం మూడు వాల్వులు మార్చేందుకు 9 గంటల పాటు నిర్విరామంగా శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈసారి మెకానికల్ వాల్వులతోనే మైట్రల్, ట్రైకుస్పిడ్, అయోటిక్ వాల్వులను మార్చారు. దాంతోపాటు ఆమెకు తీవ్రంగా ఉన్న పల్మనరీ హైపర్టెన్షన్ను కూడా చికిత్స చేశారు. మొత్తం శస్త్రచికిత్స ఇంత సంక్లిష్టమైనదే అయినా, మీనా మాత్రం మొక్కవోని ధైర్యంతో నిలబడ్డారు. శస్త్రచికిత్స చేసిన రెండో రోజే ఆమె నడవడం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ నిసర్గ మాట్లాడుతూ, కిమ్స్ ఆస్పత్రిలోని మా వైద్యబృందం నైపుణ్యానికి, నిబద్ధతకు ఈ శస్త్రచికిత్స విజయమే ఒక తార్కాణం. ఇది చాలా సంక్లిష్టమైన శస్త్రచికిత్స. పైపెచ్చు, మీనా వయసు చాలా తక్కువ, ఇంటి దగ్గర ఒక చిన్న బాబు కూడా ఉన్నాడు. ఆమెను సురక్షితంగా కుటుంబసభ్యులకు అప్పగించాల్సిన బృహత్తర బాధ్యత మాపై ఉంది. అయితే, ఆమె చక్కగా కోలుకుని, నవ్వుతూ ఇంటికి వెళ్లడం చూస్తే మా బృందమంతా ఎంతో ఆనందించింది. ఇక భవిష్యత్తులో ఆమెకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో కోలుకోవడానికి ఈ చికిత్స ఎంతగానో ఉపయోగపడుతుంది అని వివరించారు. గుండె శస్త్రచికిత్సలలో ఎన్నోసరికొత్త మార్పులు వస్తున్నాయి. గతంలో టిష్యూ వాల్వులను ఉపయోగించేవారు. వాటివల్ల దీర్ఘకాలం పాటు రక్తాన్ని పల్చబరిచే మందులు వాడాల్సిన అవసరం ఉండదు. ముఖ్యంగా గర్భం దాల్చేవయసు ఉన్న మహిళలకు అవి వాడేవారు. కానీ అవి త్వరగా పాడవుతాయి. ఇప్పుడు మెకానికల్ వాల్వులతోనే అద్భుతాలు సృష్టించగలుగుతున్నాం. ఎంత సంక్లిష్టమైన గుండె శస్త్రచికిత్సలనైనా చేసేందుకు కిమ్స్ ఆస్పత్రిలోని మా వైద్యబృందం నిరంతరం సిద్ధంగా ఉంటుంది. ఇప్పుడు ఈ శస్త్రచికిత్స విజయంతో ఇలాంటి సమస్యలతో ఇబ్బందిపడుతున్న ఇతర రోగులు కూడా పూర్తిస్థాయి ఆత్మవిశ్వాసంతో వచ్చి ఇక్కడ చికిత్స పొందేందుకు వారికి విశ్వాసం కలుగుతుంది. మీనా ఇప్పుడు తమ కుటుంబసభ్యులతో కలిసి బంగారు భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారు. ఆమె పోరాటం ఇలా గుండె సమస్యలతో బాధపడుతున్న ఎందరికో స్ఫూర్తిదాయకం. కిమ్స్ ఆస్పత్రిలోని వైద్యబృందం ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో ఉన్న రోగులకు సృజనాత్మకమైన పరిష్కారాలు చూపుతారు. గుండె వైద్యంలో అపారమైన నిబద్ధత కలిగి ఉంటారు.

# ఆపదలో ఉన్న విలేఖరికి మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ సాయం

- అధ్యక్షుడు నల్ల తీగల బాలరాజ్ చేతుల మీదుగా చెక్ పంపిణీ
- సమిష్టిగా ముందుకు వెళుతూ జర్నలిస్టులకు అండగా ఉందాం: గౌరవాధ్యక్షులు రవికుమార్ ప్రధాన కార్యదర్శి విశాల్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆపదలో ఉన్న విలేఖరిని ఆదుకోవడం మనందరి సమిష్టి బాధ్యత అని మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (రి.నెంబర్ 518/2023) అధ్యక్షులు నల్ల తీగల బాలరాజ్ గౌరవాధ్యక్షులు రవికుమార్ ప్రధాన కార్యదర్శి విశాల్ యాదవ్ లు అన్నారు. మల్కాజిగిరి కి చెందిన ఓ తెలుగు దినపత్రికలో విలేఖరిగా పని చేస్తున్న నూనెముంతల రాజుగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. మోచితికి పలు చోట్ల ఆయనకు గాయాలవడంతో పాటు మణికట్టు క్రింద భాగం విరిగింది. వైద్య చికిత్స నిమిత్తం మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) ఆధ్వర్యంలో బాధితుడు రాజు గౌడ్ కు రూ.14500 చెక్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. బాలరాజు వై. విశాల్ మాట్లాడుతూ... త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న విలేకరుల చేయుతనందించే విధంగా ప్రెస్ క్లబ్ కృషి చేయనుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సునీల్ రెడ్డి, లవ కుమార్, శివకుమార్, శ్రీకాంత్, చావా శంకర్,మనోహర్, సంగమేశ్వర్, పవన్,కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీతోనే స్త్రీ సాధికారత : కొండా సంగీత రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 4, 2024: కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు కొండా సంగీత రెడ్డి. తన భర్త, చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆమె ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. కొండ సంగీత రెడ్డి గారు గురువారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించారు. బడంగ్ పేట్, బాలాజీ నగర్ కాలనీలో 31వ వార్డు మహిళలతో సమావేశమయ్యారు. నరేంద్ర మోదీ సర్కారు మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి పాటుపడుతోందని సంగీత రెడ్డి గారు తెలిపారు. పీఎం విశ్వకర్మ, ముద్రా లోన్స్ తో మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తోందని ఆమె తెలిపారు. మహిళలు రాజకీయాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడంలో మహిళలు పెద్ద సంఖ్యలో భాగం కావాలని సంగీతా రెడ్డి పిలువునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# 'దైవలీల' పుస్తకావిష్కరణ



సౌత్‌గోవా విలేజియా వేదికపై రచయిత బాలగంగాధరయ్య రచించిన 'దైవలీల'పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆదిలీలా ఫౌండేషన్ (న్యూఢిల్లీ),మీడియా హౌస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది.డా.యస్.ఆదినారాయణ (ఆదిలీలా ఫౌండేషన్)కు అంకితమిచ్చారు. రహమతుల్లాఖాన్ (విశాఖ)చే ఘంటసాల పాటల అవధాన కార్యక్రమం జరిగింది. పృచ్ఛకునిగా రచయిత యం.బాలగంగాధరయ్య పాల్గొనడం విశేషం.విశ్రాంత నౌకా దళాధిపతి కమాండర్ డా.భూషణ్ దివాన్ ముఖ్యఅతిథిగా హాజరై రచయితను సత్కరించారు,మెమెంటోను ప్రదానం చేసారు. అభినందించారు **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్ .**

## కొలన్ శ్రీనివాసరెడ్డికి సంఘీభావం తెలుపుతూ అభిమానుల భారీ ధర్నా



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తమ అభిమాన నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిపై బుధవారం మేయర్ ప్రెస్ మీట్ లో చేసిన ఆరోపణలని వెనక్కి తీసుకోవాలని, ఆయనకు వెంటనే క్షమాపణ చెప్పాలని పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు శీనన్న అభిమానులు గురువారం నిజాంపేటలో హనుమాన్ టెంపుల్ వద్దకు తరలివచ్చి షాడో మేయర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని భుజాన వేసుకుని నిజాంపేటలో జెండా రెపరెపలాడేలా చేసిన నాయకుడు కొలన్ శ్రీనివాసరెడ్డి అని అలాంటి వారి సూచనలు సలహాలు తీసుకోకుండా అధిష్టానం అవినీతి ఆరోపణలు ఉన్న వ్యక్తిని పార్టీలోకి తీసుకోవడం దారుణమైన చర్య అని అన్నారు. కార్యకర్తల అభిప్రాయాలు కూడా తీసుకోకపోవడం సోచనీయమని ముక్తకంఠంతో నినదించారు. ఇకనైనా పార్టీకి పనిచేసిన వారికి గౌరవమిచ్చేలా పెద్దలు చర్యలు చేపట్టాలని కోరారు.

## నేషనల్ స్పేస్ సొసైటీ స్పేస్ సెటిల్మెంట్ బహుమతి సాధించిన నారాయణ పాఠశాల



హైదరాబాద్ మేజర్ న్యూస్ : విద్యతో పాటు , ఆట పాటలు, వైజ్ఞానిక పోటీలు విద్యార్థులలో మానసిక, శారీరక ఆనందం కలగజేస్తాయి. విద్యార్థులలో ప్రతిభా పాటవాలను వెలికి తీయడానికి నారాయణ విద్యాసంస్థలు ఎల్లప్పుడు ముందంజలో ఉంటాయి.అందుకు నిదర్శనం దిల్సుఖ్ నగర్ బ్రాంచ్ నారాయణ పాఠశాల ఎనిమిదో తరగతి చదువుతున్న శ్రీగౌరీ కి నేషనల్ స్పేస్ సొసైటీ స్పేస్ సెటిల్మెంట్ వారు అంతర్జాతీయంగా నిర్వహించిన పోటీలో ఈ విద్యార్థిని హానరబుల్ బహుమతిని సాధించింది ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యము జిఎం గోపాల్ రెడ్డి ఏజీఎం హేమంబర్, ఆర్ఐ రవిప్రసాద్, ఆర్డి శివరంజనీ, మహేశ్వరి, కోఆర్డినేటర్ రఫిక్, గాయత్రి, తెలంగాణ ఎస్ఎస్సి ఇంచార్జ్ ముంతాజ్, పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్, ఏడి అశోక్ కుమార్, ఏవో కిరణ్ కుమారి, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ లక్ష్మి కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి విద్యార్థిని అభినందించారు .

# 37 కేసులకు సంబంధించి రూ.1,01,49,370/- విడుదల

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఇప్పటి వరకు 40 కేసులలో 50 వేల రూపాయలు మించి ఆధారాలు లేని రూ.1,63,78,370/- లు జి డి సి కి సిఫార్సు చేయగా అందులో, 37 కేసులకు సంబంధించి పూర్తి ఆధారాలు ఉన్న రూ.1,01,49,370/- లు విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు.

జిల్లాలో 50 వేల రూపాయలు మించి ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న/ రవాణా చేస్తున్న నగదు రూ.1,63,78,370/- లను 40 మంది వ్యక్తుల నుండి వివిధ ఎన్ఫోర్స్మెంట్ సీజ్ చేయగా అందులో ఇప్పటివరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సరియైన ఆధారాలు సమర్పించిన 37 మందికి 1,01,49,370/- రూపాయల నగదు విడుదల చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన నగదులో 10 లక్షలు మించి పట్టుబడిన రూ.59,29,000/- నగదు కు సంబంధించి రెండు కేసులను ఆదాయ పన్ను శాఖకు రెఫెర్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.




ఒక కేసులో సీజ్ చేసిన 3 లక్షల రూపాయలు , సరైన ఆధారాలు సమర్పించనందున విడుదల కాలేదని, సంభందిత వ్యక్తులు సరైన ఆధారాలు సమర్పించి డబ్బు విడుదల చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు.

ఈ విషయంలో ఎవేని సందేహాలున్నట్లతే జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఛైర్మెన్ 9618888110, కమిటీ కన్వీనర్ మొబైల్ నంబర్ ,9177872240 లలో సంప్రదించవచ్చని తెలిపారు.నగదు సీజ్ కు గురైన వారు పూర్తి ఆధారాలతో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం సంప్రదించాలని సూచించారు.సీజ్ చేసిన నగదుకు సంబంధించి సంబంధిత వ్యక్తులు పూర్తి ఆధారాలను జిల్లా గ్రీవెన్స్ కమిటీలో సమర్పించాలని, కమిటీ పరిశీలించి సరైన ఆధారాలు ఉన్నట్లయితే సీజ్ చేసిన నగదును విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## పాలన అనేది కేవలం సేవా దృక్పథంతో ఉండాలి : రాష్ట్రీయ మానవ్ పార్టీ



సోమాజిగూడ /మేజర్ న్యూస్: దేశంలో రాజకీయాలు వ్యాపార మైన ప్రస్తుత తరుణంలో సేవా దృాఎక్పథంతో పాలన అందించడమే లక్ష్యంగా తమ పార్టీ ని స్థాపించినట్లు రాష్ట్రీయ మానవ్ పార్టీ (ఆర్ఎంపీ) జాతీయ అధ్యక్షుడు ఎం యోగేష్ శెట్టి అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపిక చేసిన డేవిడ్ పాల్ కు నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో విద్యా వైద్యం తో పాటు రాజకీయాలు కూడా భారీ వ్యాపారంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక స్పృాఎహ కలిగి దేశానికి సేవ చేసే ఉన్నత లక్ష్యం కలిగిన పేదవారు రాజకీయాల్లోకి రాలేని దుస్థితిని ప్రస్తుత పార్టీలు తీసుకువచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. 140 కోట్ల జనాభా కలిగిన దేశంలో వేళ్లపై లెక్కబెట్టగలిగే పార్టీలు మాత్రమే అధికారాన్ని చేజిక్కిం చు కుం టున్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రాంతాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్న విధానాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే ఇలాంటి స్వార్థ ప్రయోజనాలను ఆశించకుండా ప్రజాసేవ కోసం ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించే లక్ష్యంతో పార్టీని స్థాపించామని చెప్పారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో దేశవ్యాప్తంగా 130 కి పైగా స్థానాల నుంచి పోటీ చేయనున్నట్లు చెప్పారు.

# జీవ వైవిధ్యాన్ని కాపాడుకుంటేనే మానవ మనుగడ



- తోటి జీవుల మనుగడతోనే మనిషి జీవితం ముడిపడి ఉంది
- జిహెచ్ఎమ్సి నీళ్ల తొట్టెల పంపిణీలో భావన శ్రీనివాస్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్రెడ్డినగర్ గాయత్రినగర్ బ్యాంక్ కాలని మొదటి ముద్ద పరిసర కాలనీలు, లింగోజిగూడ డివిజన్ శాతవాహననగర్ కాలనీ నిర్మలా పిరమిడ్ ధ్యాన కేంద్రంలోని శాఖాహారులైన జంతు ప్రేమికులకు జిహెచ్ఎమ్సి పశువర్ధక శాఖ రూపొందించి అందించిన కుక్కల నీళ్ల తొట్టెలను జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కలు విశ్వాసానికి ప్రతి రూపాలని, వాటికి సమయానికి తగిన ఆహారం, నీళ్లు అందిస్తే విశ్వాసంతో తోక ఊపుకుంటూ మనుషులకు కాలపా కుక్కలుగా పని చేసి దొంగల బారి నుంచి కాపాడతాయని, నేర పరిశోధనలో కూడా పోలీస్, బాంబ్ స్క్వాడ్, డిటెక్టివ్ వ్యవస్థల లాంటివన్నీ కూడా కుక్కల సాయం తీసుకుంటారని, ఒక జీవి మీద మరొక జీవి ఆధారపడి జీవించే ఆహారపు గొలుసు చక్రాన్ని జీవ వైవిద్యం అంటారన్నారు. జీవ వైవిద్యాన్ని కాపాడుకునే అవసరం మనిషి మనుగడకు ముఖ్యమని, 84 లక్షల జీవరాశులు భగవంతుని సృష్టిలో భాగమేనని, వాటి మనుగడతోనే మానవ జీవితం ముడిపడి ఉందన్నారు. అందుకోసం కుక్కలను పోషించుకోవాల్సిన బాధ్యత కూడా మనిషికే ఉందని, ఈ విషయాలు గమనించినందునే ప్రభుత్వాలు జీవ వైవిధ్య పరిరక్షణ చట్టాలు రూపొందించి అమలు చేస్తున్నాయని భావన పేర్కొన్నారు. జిహెచ్ఎమ్సి ఎల్బీనగర్ జోన్ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ యాదగిరి మొదలు పెట్టిన డాగ్ బౌల్స్ పంపిణీ కార్యక్రమం అభినందనీయమన్నారు. మనుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వాటి నియంత్రణకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు అవశ్యం అవుతున్నాయన్నారు. ఇటీవల కుక్కలు మనుషుల మీద దాడి చేయడానికి కారణం మనుషులు వాటిని పట్టించుకోకపోవడమేనని, వాటికి సమయానికి తిండి, నీళ్లు దొరకని కారణంగానే అవి ఆకలి, అసహనంతో ఆగ్రహావేశాలకు లోనై కరవడం జరుగుతుందన్నారు. అంతమాత్రాన వాటిని నిర్మూలించాలనే ఉద్యమాలు చేయడం సబబు కాదని, అలాంటి ప్రయత్నం సృష్టి వినాశనానికి, జీవుల మనుగడకు విఘాతం కాగలదని గుర్తు చేశారు. శ్రీ మతి లత, మమత రమేష్ ల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ధ్యాన జగత్ మాస పత్రిక ఎడిటర్ టి. వాణి, శాతవాహన నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రిక్కల గోపాల్రెడ్డి, గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ ఫేస్-4 సంక్షేమ సంఘం గౌరిశెట్టి మనోజ్కుమార్, ఫేజ్-2 ప్రతినిధి శ్రీరాములుగౌడ్, శ్రీశ్రీనివాసా కాలనీ మాజీ అద్యక్షులు దయాకర్ ముదిరాజ్, బృందావన్ కాలనీ ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డిలు అతిధులుగా విచ్చేయగా, సూర్యకుమారి, రుక్మిణి, వెంకటేశ్వర్లు, అహల్య, అరుంధతి, ఈశ్వర్, సుధాకర్, విజయ్, కుమార్, కృష్ణవేణి, మారుతమ్మ, ఉమ, ధ్యానులు, మహిళలు పాల్గొన్నారు.

## భవాని కాలనీలోని శ్రీఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయం పూజరుల వసతి గృహ నిర్మాణంకోసం భూమి పూజ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃభవాని కాలనీలోగల శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న పూజారులకు తగిన వసతి సౌకర్యాన్ని కల్పించేందుకుగాను వసతి గృహ నిర్మాణ పనులకు భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం విజయ్కుమార్,గణేష్ జోషి, భరత్, మహేష్ పూజారుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సి. బాల్రాజ్, అధ్యక్షులు పి. నీలకంఠం,ప్రధాన కార్యదర్శి ఎం. కృష్ణా యాదవ్,కోశాధికారి టి. ఆశోక్కుమార్,శంకర్రావు, సి.మోహన్,సంజీవరెడ్డితోపాలు పలువురు భక్తులు పాల్గొన్నారు. ఏవరైన భక్తులు పూజారుల వసతి గృహ నిర్మాణానికి స్వచ్ఛంధంగా విరాళాలు ఇవ్వాలనుకుంటే,ఆలయ కమిటీని సంప్రదించాలన్నారు.

## ఇబ్రహీంబాగ్లోని వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న లలితాకుమారి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃరానున్న లోక్సభ ఏన్నికల దృష్ట్యా పోలింగ్ బూత్లో నిర్వహించవల్సిన విధులకు సంబంధించిన కార్వాన్ నియోజకవర్గంకు సంబంధించిన ఏన్నికల్లో పోలింగ్ బూత్లో విధులు నిర్వహించే పి.ఓ.లు,ఏ.పి.ఓ.లకు ప్రత్యేకంగా లంగర్హౌజ్ ఇబ్రహీంబాగ్లోని వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రత్యేకంగా బల్దియా సర్కిల్-13కు సంబంధించిన అధికార,సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

# రాంగనర్లో ఇఫ్తార్ విందు



రాంగనర్లో ఇఫ్తార్ విందు రాంగనర్లో జరిగింది. బీఆర్ఎస్సీనియర్ లీడర్ వహీద్ అలీ బాయ్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. బీఆర్ఎస్నేత రాంగనర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రహమత్ బాయ్ (బందన్ ఫంక్షన్ హాల్ నిర్వాహకుడిని) ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. మతసామరస్యానికి బీఆర్ఎస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని శ్రీనివాస్రెడ్డి పేర్కొన్నారు. -ముషీరాబాద్,మేజర్న్యూస్

# హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని బాలానగర్ చౌరస్తాలో జీహెచ్ఎంసీ 2బీ.హెచ్.కే ఫ్లాట్స్ ఆవరణలో హనుమాన్ దేవాలయ నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. యువతను ఆధ్యాత్మికం వైపు పయనించేలా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ఇంచార్జ్ రమేష్, జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, ఓబీసీ అధ్యక్షులు రాజేందర్, బీజేవైఎం నాయకులు సమంత్, రూప, సిద్ధు, దేవాలయ కమిటీ సభ్యులు పుష్ప గౌడ్, కౌసల్య గౌడ్, సరళ, నరేందర్, శ్రీను, శ్రీను గౌడ్, మోహన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ డెలివరీ సెంటర్‌ను ప్రారంభించిన పిఎస్ఆర్ టెక్ హబ్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : సాంకేతిక ఆవిష్కరణలలో మార్గదర్శక శక్తి అయిన పి ఎస్ ఆర్ టెక్ హబ్, భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులో నూతన ఆవిష్కరణల కేంద్రంగా ఉన్న సైబర్ గేట్వే వద్ద ఉన్న తన అత్యాధునిక గ్లోబల్ డెలివరీ సెంటర్ను తెలంగాణ రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు వాణిజ్య , మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు గ్లోబల్ టెక్నాలజీ సొల్యూషన్స్లో శ్రేష్ఠతను పునర్నిర్వచించటానికి పిఎస్ఆర్ టెక్ హబ్ గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఆవిష్కరణలకు కేంద్రంగా వ్యూహాత్మకంగా ఉంచబడిన, గ్లోబల్ డెలివరీ సెంటర్ ఆవిష్కరణ, సహకారం మరియు భవిష్యత్ సాంకేతిక పరాక్రమం యొక్క ఒక వెలుగురేఖగా ఉద్భవించగలదని హామీ ఇచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఖాతాదారులకు సరిపోలని ఉత్పత్తులు, పరిష్కారాలు మరియు సేవలను అందించడంలో అచంచలమైన నిబద్ధతతో, కేంద్రం ఆవిష్కరణలను ప్రోత్సహించే మరియు పరివర్తనాత్మక ఫలితాలను నడిపించే డైనమిక్ వాతావరణాన్ని సూచిస్తుంది. వుల్లూరి శ్రీ రంగారావు (పరిశ్రమలో పిఎస్ఆర్ అని పిలుస్తారు), పిఎస్ఆర్ టెక్ హబ్ యొక్క ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, పిఎస్ఆర్ టెక్ హబ్లో, సాధ్యమయ్యే వాటి సరిహద్దులను ముందుకు తీసుకురావడానికి మేము అంకితభావంతో ఉన్నాము అని తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఎస్ఆర్ టెక్ హబ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజ్ (ధర్మ రాజు చక్రవరం) మాట్లాడుతూ టెక్ పరిశ్రమలో, మా గ్లోబల్ డెలివరీ సెంటర్ ప్రారంభం మా ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది, ఇది కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్లకు వినూత్న పరిష్కారాల పంపిణీని వేగవంతం చేయడానికి మాకు వీలు కల్పిస్తుంది. తాజా సాంకేతిక పురోగతులతో మరియు ప్రవీణులైన నిపుణుల బృందంతో పనిచేసే పిఎస్ఆర్ టెక్ హబ్ గ్లోబల్ డెలివరీ సెంటర్, సాంకేతిక ఆవిష్కరణలు మరియు క్లయింట్ సంతృప్తి యొక్క ప్రమాణాలను మరింత పెంచుతూ, సమగ్రమైన సేవలను అందించడానికి సిద్ధంగా ఉంది. అత్యుత్తమ అభిరుచి మరియు క్లయింట్ విజయానికి నిబద్ధతతో నడుపబడుతోంది. 2016లో మైక్రో సేల్స్ స్టార్టప్గా ప్రారంభించినప్పటి నుండి, పిఎస్ఆర్ గ్రూప్ ప్రపంచవ్యాప్తంగా 220+ ఉద్యోగులు మరియు 8 స్థానాలతో పిఎస్ఆర్ టెక్ హబ్ గా అభివృద్ధి చెందింది. అని అన్నారు

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

- చేతనైనంతలో సేవా కార్యక్రమాలు నిర్వహిద్దాం
- సామాజిక బాధ్యత నెరవేర్చుకుందాం
- సామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ టీడీపి అధ్యక్షులు గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత ఉందని సామాజిక కార్యకర్త, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ టీడీపి అధ్యక్షులు గద్దె విజయ్‌నేత ఆకాంక్షించారు. మండుటెండల్లో వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని వేసవిలో వాటి ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ బస్టాప్‌లో గంగరాజు వెంకట చలపతిరావు జ్ఞాపకార్థం గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు డైరెక్టర్ కృష్ణాదిశేషు, పి.వి. చౌదరి, పాండు నేత, హస్తినాపురం టీడీపి అధ్యక్షుడు గిరియాదవ్, పద్మక్క, శేఖర్ నేత, జిఎమ్ రాజు, మధు, గిరి, నరేష్ నేత, సైదులు, శ్రీను, ప్రవీణ్, సంతు, మల్లేష్ తదితరులు హాజరయ్యారు. గత 18 సంవత్సరాలుగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో వేసవిలో చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్న గద్దె విజయ్‌నేత సేవలు హర్షణీయమని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజ హితం కోరుతు తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్‌నేత ను యువత ఆదర్శంగా తీసుకొని తమ వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా తాను ప్రతి వేసవిలో చలి వేంద్రాలు ఏర్పాటు చేస్తున్నానని, వేసవిలో చలివేంద్రాల ఏర్పాటుతో పాటు కాలనీలలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, రక్త దాన కార్యక్ర మాలు నిర్వహించడం, కాలనీల పరిశుభ్రతలో కీలక పాత్ర వహించే పారిశుధ్య కార్మికులు, పేదలకు తన వంతుగా దుప్పట్లు, చీరలు పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుకు సాగుతున్నాన ని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని విజయ్‌నేత పేర్కొన్నారు.

# దక్షిణాసియాలో వృద్ధే లక్ష్యంగా క్వాలిటీ కేర్ గ్రూప్ ఛైర్మన్

## నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా డాక్టర్ హరి ప్రసాద్ నియామకం

### - మేనేజింగ్ డైరెక్టర్‌గా వరుణ్ ఖన్నా

హైదరాబాద్, ఏప్రిల్ 4, 2024: భారతదేశంలో అతిపెద్ద కేంద్రీకృత ఆరోగ్య సంరక్షణ ప్రధాత క్వాలిటీ కేర్.. మార్క్యూ గ్లోబల్ ఇన్వెస్టర్లు బ్లాక్‌స్టోన్, టీపీజీ మద్దతుతో దక్షిణాసియాలో వృద్ధే లక్ష్యంగా క్వాలిటీ కేర్ గ్రూప్ ఛైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా డాక్టర్ హరి ప్రసాద్,మేనేజింగ్ డైరెక్టర్‌గా వరుణ్ ఖన్నా నియమితులయ్యారు. డాక్టర్ హరి ప్రసాద్ కు ముప్పై సంవత్సరాల అనుభవం ఉంది. ఇటీవల అపోలో గ్రూప్ హాస్పిటల్స్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. అపోలో హాస్పిటల్స్ 1,200 పడకల నుంచి 10,000 పడకల స్థాయికి ఎదగడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కూడా పని చేస్తున్నారు. రాయల్ కాలేజ్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్, యూకే, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఆయన్ను ఫెలోషిప్‌తో సత్కరించింది. ఆస్ట్రేలియాలోని మాక్వేరీ విశ్వవిద్యాలయం గ్లోబల్ ఎండీ ప్రోగ్రామ్‌కు క్యాంపస్ డీన్‌గా కూడా ఉన్నారు. ఆసియాలో మొట్టమొదటి ఆరోగ్య నగరమైన హైదరాబాద్‌లో అపోలో హెల్త్ సిటీని స్థాపించడంలో ఆయన సహాయం చేశారు. తన విస్తారమైన వైద్య నైపుణ్యాన్ని, తిరుగులేని దృష్టిని, వైద్య విజ్ఞాన రంగంలో నేర్చుకున్న విషయాలను సంస్థకు తీసుకువస్తున్నారు. వరుణ్ ఖన్నాకు హెల్త్‌కేర్ రంగంలో పద్నాలుగు సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఇటీవల ఇండోనేషియాలోని సిలోమ్ హాస్పిటల్స్ గ్రూప్‌లో హెల్త్‌కేర్ బిజినెస్, ఇన్వెస్ట్‌మెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు (2 బిలియన్ల మార్కెట్ క్యాప్ హాస్పిటల్ చైన్) అక్కడ ఆయన 30మిలియన్ల నుంచి ఈబీఐటీడీఏని పెంచారు. 130ఎం, సహ్యాద్రి హాస్పిటల్స్, ఇండియాలో ఛైర్మన్ కూడా. భారతదేశం, దక్షిణాసియా, ఏషియన్ అంతటా పరిణతి చెందిన బహుళజాతి మెడ్–టెక్ కంపెనీలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలను అభివృద్ధి చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. అదనంగా ఏఎంసీహెచ్ఏఎం నేషనల్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్‌గా, అద్వామెడ్ ఇండియా వర్కింగ్ గ్రూప్, ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా, ఫిక్కీ హెల్త్ సర్వీసెస్ కమిటీకి కో–చైర్‌గా, నాట్ హెల్త్ కార్యదర్శి, కోశాధికారిగా పనిచేశారు. క్వాలిటీ కేర్‌లోని మూడు హాస్పిటల్‌లో 4,500 పైగా పడకలు కలవు. అందులో కిమ్స్ హెల్త్‌ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గా డాక్టర్ ఎంఐ సహదుల్లా, కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జస్దీప్ సింగ్, ఎవర్‌కేర్ బంగ్లాదేశ్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రత్నదీప్ చస్కర్ నేతృత్వంలో నడుస్తున్నాయి.



# 6 న రాజధాని పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో రాజధాని పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ప్రేరణ మహోత్సవ్ 2 కే 2 ఫోర్ పాపారాయుడు నగర్ లోని అశోక గార్డెన్స్ లో ఈనెల 6 న శనివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ఛైర్మన్, కరస్పాండెంట్ యాద నరేంద్ర గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జబర్దస్త్ ఫేమ్ కమెడియన్ రాజమౌళి, సోషల్ మీడియా (ఎస్.ఎస్. కపుల్స్ ఇన్ఫ్లుయెన్సర్స్) సంధ్య శ్రీకాంత్ దంపతులు హాజరవుతారని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

# బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుమార్ యాదవ్ నియామకం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా నియమింపబడిన కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. బండి సంజయ్ కుమార్ కూడా కుమార్ యాదవ్ కు అభినందనలు తెలిపి పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని తెలుపారని కుమార్ యాదవ్ అన్నారు. అలాగే రాష్ట్ర కమిటీలో అవకాశం దొరికినందుకు సంతోషమని ఇచ్చిన బాధ్యతను గొప్ప అవకాశం గా భావించి పార్టీ పటిష్టత కోసం రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థుల గెలువు కోసం కృషి చేస్తానని అన్నారు. అలాగే అందరి సహకారంతో ముందుకు సాగడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు....

# క్లాసిక్ మిసెస్ ఇండియా విజేతగా రత్నా మెహ్రా



హైదరాబాద్ మేజర్ న్యూస్ : రెండు రోజుల క్రితం గుర్గావ్లో జరిగిన క్లాసిక్ మిసెస్ ఇండియా 2024 పోటీలో హైదరాబాద్కు చెందిన రత్నా మెహ్రా క్లాసిక్ మిసెస్ ఇండియా 2024 టైటిల్ విజేతగా నిలిచారు. గెలిచిన సందర్భముగా మనికొండ ల్యాంకో హిల్స్ లోని ల్యాంకో హంగింగ్ గార్డెన్స్ క్లబ్ హౌస్ లో మీడియా తో సమావేశం అయ్యారు, ఈ సమావేశం లో ముఖ్య అతిథులు గా మిస్సెస్ ఇండియా తెలంగాణ రీజనల్ డైరెక్టర్ మిస్సెస్ మమత త్రివేది పాల్గొన్నారు. ఈ సందర్భముగా రత్న మెహ్రా కాంపిటీషన్ గురించి వివరిస్తూ ఎన్నో ఇంటర్వ్యూలు, ఆడిషన్స్ తర్వాత ఫైనల్ రౌండ్కు 30 మంది మహిళలు పోటీలో నిలిచారు. టూరిజమ్, నేషనల్ కాస్ట్యూమ్ రౌండ్, టాలెంట్ రౌండ్, రెట రౌండ్, క్లాసికల్ డ్యాన్స్ రౌండ్ వంటి రకరకాల విభాగాలలో రాణించి.. మిస్సెస్ ఇండియాగా నేను విజేతగా నిలిచాను . ఈ పోటీల గెలువు అంత సులభమేం కాదని, తన భర్త రూపేష్ కుమార్ బలభద్ర మరియు కుటుంబసభ్యుల తోడ్పాటు, స్నేహితుల సహకారంతోనే ఇది సాధ్యమైందని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క మహిళా ఎంతో పోటీని ఇచ్చారని ఆమె పేర్కొన్నారు. ఇక రత్నా మెహ్రా విషయానికి వస్తే హైదరాబాద్లో పుట్టి పెరిగి . సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ స్కూల్లో చదువుకున్నారు. ఐఐఎంలో కామర్స్లో గ్రాడ్యుయేట్ చేసిన ఆమె, అనంతరం ఎంసీఏ చేశారు. ప్యాషన్, అంకితభావం, సానుకూల దృక్పథం, కష్టపడే తత్వము నాయకత్వ లక్షణాలు తన బలాలుగా ఆమె చెబుతుంటారు. ఇద్దరు పిల్లల తల్లిగా ఆమె సాధించిన విజయం మరికొందరికి స్ఫూర్తిగా నిలుస్తోంది. బిజినెస్, కుటుంబం తనకు రెండు కళ్లుగా చెబుతున్నారు. అంతేకాకుండా తను 2023లో మిస్సెస్ ఇండియా తెలంగాణ రన్నరప్ గా కూడా నిలిచారు.

# ఇంజనీరింగ్ విభాగాల మధ్య సరిహద్దులను చెరిపివేయాలి

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన ఎంఐటీ ప్రొఫెసర్ నీలిమ,





హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఇంజనీరింగ్ విభాగాల మధ్య సరిహద్దులను చెరిపివేయాలని, సంక్లిష్ట వ్యవస్థల్లోని వివిధ కారకాలు, పరస్పర చర్యలకు సమగ్ర పరిష్కారాలను అభివృాఎద్ధి చేయాలని మణిపాల్, ఎంఐటీలోని సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నీలియా బయ్యావు సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృాఎత్రిమ మేథ యుగంలో అంతర్ విభాగ పరిశోధన, హెచ్ పీసీ ' అనే అంశంపై గురువారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు. కృాఎత్రిమ మేథ యుగంలో సంక్లిష్ట సవాళ్లను ఎదుర్కోవడంలో, ఆవిష్కరణలను నడపడంలో అంతర్ విభాగ సహకారం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ నీలిమ నొక్కి చెప్పారు. సమాజ అవసరాలు, వృాఎద్ధి పథాన్ని సంగ్రహించడం, అధిక పనితీరు గల కంప్యూటింగ్, నెల్లిక పరిగణనలు, సంఘంతో మమేకమవడం వంటి వాటిని ఆమె వివరించారు. తమ బంగారు భవిష్యత్తు కోసం కృాఎత్రిమ మేథ పనిభారం కోసం ప్రత్యేక హార్డ్ వేర్ నిర్మాణాలను అభివృాఎద్ధి చేయడంపై ఈసీఈ విద్యార్థులు దృాఎష్టి సారించాలని డాక్టర్ నీలిమ సూచించారు. పనితీరు, శక్తి సామర్థ్యాలను మెరుగుపరచడానికి టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లు, న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్లు, స్నైకింగ్ న్యూరల్ నెట్ వర్క్ల ల వంటి కృాఎత్రిమ మేథ వేగం పెంచడం కోసం నూతనడిజైన్ లను అన్వేషించాలన్నారు. తక్కువ శక్తితో నడిచే కృాఎత్రిమ మేథ ప్రాసెసింగ్ యూనిట్లు, హెచ్ పీసీ కోసం అత్యంత వేగవంతమైన ఇంటర్ కనెక్టులు , కృాఎత్రిమ మేథ-హెచ్ పీసీ ల అనుసంధానం కోసం మెమురీ ఆర్కిటెక్చర్లు, కృాఎత్రిను మేథ ఆధారిత చిల్ల రూపకల్పనతో పాటు విశ్వసించదగ్గ భద్రతం గురించి నేర్చుకోవాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి అతిథిని సత్కరించగా, ఈఈసీఈ విభాగాధిపతి. ప్రొఫెసర్ టి.మాధవి స్వాగతించారు. ప్రొఫెసర్ పి. త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

## సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన పవన్ కుమార్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఖైతరాబాద్ ఎమ్మెల్యే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం అందచేసి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఎన్నికలు ముగిసిన అనంతరం జిల్లా ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దంపతులతో కూడిన చిత్రపటాన్ని అందజేశారు. జిల్లా ఏర్పాటు విషయంలో తనవంతు మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని గతంలోనే ప్రకటించి నేడు ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లిన దానం నాగేందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి సాదం బాల్‌రాజ్ యాదవ్, సభ్యులు అశోక్, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, జగ్గయ్య తదితరులు ఉన్నారు.



# 4వ ఫ్లాగ్‌షిప్ హెల్త్ ఆఫ్ నేషన్ రిపోర్ట్‌ని ఆవిష్కరించిన అపోలో

హైదరాబాద్ మేజర్ న్యూస్ : భారతదేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ హెల్త్కేర్ ప్రొవైడర్స్ అయిన అపోలో హాస్పిటల్స్ తన ఫ్లాగ్షిప్ వార్షిక నివేదిక హెల్త్ ఆఫ్ నేషన్ యొక్క తాజా ఎడిషన్ను ఆవిష్కరించింది. భారతదేశంలో క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు, హృాఎదయ సంబంధ వ్యాధులు మరియు మానసిక ఆరోగ్య సమస్యలతో సహా నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల (ఎన్సిడి లు) పెరుగుదలపై నివేదిక వెలుగునిస్తుంది, ఇవన్నీ దేశం యొక్క మొత్తం ఆరోగ్యంపై గణనీయంగా ప్రభావం చూవుతాయి. గ్లోబల్ రేట్లతో పోల్చితే భారతదేశంలో క్యాన్సర్ సంభవం పెరుగుతు ండడం, భారతదేశాన్ని ప్రపంచ క్యాన్సర్ రాజధానిగా మార్చడం ముఖ్యంగా ఆందోళనకరం. ప్రీ-డయాబెటీస్, ప్రీ-హైపర్టెన్షన్ మరియు మానసిక ఆరోగ్య రుగ్మతలు వంటి పరిస్థితుల కారణంగా ఆరోగ్య సంరక్షణ భారం సంభావ్య పెరుగుదలను కూడా ఈ నివేదిక అంచనా వేసింది. రెగ్యులర్ హెల్త్ స్క్రీనింగ్ల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, నివేదిక రక్తపోటు మరియు బాడీ మాస్ ఇండెక్స్ స్థాయిలను తగ్గించడంలో వారి పాత్రను నొక్కి చెబుతుంది, తద్వారా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. భారతదేశంలో ఆరోగ్య తనిఖీల వ్యాప్తిని పెంచాల్సిన అవసరం కొనసాగుతున్నప్పటికీ, ప్రజలు మునుపటి కంటే నేడు మరింత సమగ్రమైన ఆరోగ్య తనిఖీలను ఎంచుకుంటున్నారు, ఇది ఒకరి ఆరోగ్యం మరియు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సానుకూల దశ అని అపోలో డేటా మరింత కనుగొంది. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ వైస్ ఛైర్పర్సన్ డాక్టర్ ప్రీతారెడ్డి మరియుప్రెసిడెంట్ , సీఈఓ డాక్టర్ మధు శశిధర్ లు మాట్లాడుతూ, మన దేశ అభివృాఎద్ధిలో ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను అతిగా చెప్పలేము. మా హెల్త్ ఆఫ్ నేషన్ రిపోర్ట్లో, నాన్-కమ్యూనికేషన్ వ్యాధుల భారంపై దృాఎష్టిని మరియు అవగాహనను ఆకర్షించాలని మేము ఆశిస్తున్నాము మరియు మొత్తం ఆరోగ్య సంరక్షణ పర్యావరణ వ్యవస్థ మరియు దేశం ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని మరియు మనం పోరాడగలిగేలా ఏకీకృాఎత దృాఎక్పథాన్ని కలిగి ఉండాలని గట్టిగా విశ్వసిస్తున్నాము. నిజమైన అర్థంలో ఎన్సిడి లు. క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు మరియు ఊబకాయం యొక్క పెరుగుతున్న అంటువ్యాధితో పోరాడటానికి, నిరోధించడానికి మరియు తిప్పికొట్టడానికి తక్షణ జోక్యాల యొక్క ముఖ్యమైన అవసరాన్ని మా పరిశోధనలు ప్రదర్శిస్తాయి. ప్రజలకు అవగాహన కల్పించడం మరియు వ్యక్తిగతీకరించిన నివారణ ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను రూపొందించాల్సిన అవసరం ఎన్నడూ లేనంతగా ఉంది. ఆరోగ్య మౌలిక సదుపాయాలలో పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వడం, నివారణ ఆరోగ్య సంరక్షణ చర్యలను ప్రోత్సహించడం మరియు ఆరోగ్య అసమానతలను పరిష్కరించడం ద్వారా, మన దేశం యొక్క పూర్తి సామర్థ్యాన్ని అన్లాక్ చేయగలమని మరియు సమగ్రమైన మరియు స్థిరమైన అభివృాఎద్ధికి మార్గం సుగమం చేయగలమని విశ్వసిస్తున్నాము .నాన్-కమ్యూని కేబుల్ వ్యాధులు గణనీయంగా పెరగడం, వ్యక్తులు, సంఘాలు మరియు దేశాలకు భయంకరమైన సవాళ్లను విసురుతూ ప్రపంచ ఆరోగ్య దృాఎశ్యంలో తీవ్ర మార్పును సూచి స్తోంది. నివారణ ఆరోగ్య సంరక్షణలో ఆవిష్కరణ మరియు ప్రాప్యతను పెంచడం అనేది మొత్తం ఆరోగ్య సంరక్షణ పరిశ్రమకు తప్పనిసరిగా ప్రాధాన్యత నివ్వాలి. అపోలో హాస్పిటల్స్, మేము అత్యంత వ్యక్తిగ`తీకరించిన మరియు ప్రభావవం తమైన సేవలను అందించడానికి హెల్త్కేర్ డెలివరీ అడ్డంకులను అధిగమించడానికి సాంకేతికతను చురుకుగా అనుసంధానిస్తు న్నాము. అని అన్నారు

# రూ. 11,65,000ల నగదు డబ్బును పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్,ఈస్ట్ జోన్ టీలు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేస్తుండగా,సంతోష్ ధాబ ప్రాంతంలో లంగర్‌హౌజ్‌లోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఠాకూర్ సోహన్‌సింగ్ (38) వాహనాన్ని తనిఖీ చేయగా, అతనివద్దనుంచి లేక్కకురాని రూ.11,65,000ల నగదును లభించడంతో, అట్టి డబ్బును స్వాధీనం చేసుకున్నట్లు ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు. డబ్బును తీసుకెళ్ళుతున్న వ్యక్తిని,నగదు డబ్బును విచారణ నిమిత్తం షాహినాయత్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో 4.4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి 4.4 కిలోల గంజాయి,మూడు సెల్‌పోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ తెలపారు. డి.సి.పి. తెలిపిన వివరాల ప్రకారం.... అనిల్‌కుమార్(37),హరేంద్ర మోహన్ ఖాన్ (50),పర్వేజ్ ఖాన్ (37)లుకల్సి సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు అక్రమంగా గంజాయిని అధిక ధరకు తమకు తెలిసిన వ్యక్తులకు అమ్మేందుకు తగిన ప్రణాళికను రంచించారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో తమ పోలీసులు మాటువేసి,గంజాయిని అమ్మేందుకు వెళ్ళైతున్న ముగ్గురిని తమ పోలీసులు పట్టుకుని,వారివద్దనుంచి 4.4.కిలోల గంజాయితోపాటు మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం వారిని బోరబండ పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు.

# అగ్నితోరణం...



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః నేతల కప్పగంతులపై కవి ఆర్ద్ర స్పందన ...1ఃప్రజాస్వామ్యం సిగ్గుపడ్తుంది ..నేతల కండువాల మార్పు చూసి.. ప్రజాసేవ కోసమే పాపం అందరి ఆరాటం!.. కూడ బెట్టుకున్నవి రక్షించుకోవడం కోసమేనని జనాలు బాహటంగానే పెదవి విరుస్తున్నారు!2ఃసంఘటి త,అసంఘటిత కార్మిక కర్షక ..ఉద్యోగ చిరుద్యోగుల దుఃఖాల్ని తుడిచేదెవరు?. .వారి జీవన విధ్వంసాన్ని ఆపేదెవరు?3ఃవిశ్వవ్యాప్తంగా వీస్తున్నవి యుద్ధోన్మాదగాలులు..క్షేత్రస్థాయిలో దేశాలు అభద్రత అంచుకు జారుకుంటున్నాయి..4ఈ సందిగ్ధ కూడలిలో మనుషులెటువైపు.. నేతలెటువైపు..5ః మనుషులంతా.. చేయిచేయి కలిపి మానవ హారమవ్వాలి..ఆలోచనల్ని కలబోసి చైతన్యమవ్వాలి. .అక్షరాల్ని రగిల్చి అగ్నితోరణమవ్వాలి...!!(రచన ః ఆర్ద్ర)



కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ ఫేజ్-2 కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు సతీష్ రెడ్డి, రాజారెడ్డి, సలీముద్దిన్, శ్రీనివాస్, వెంకటచారి, రాధాకృాఎష్ణ, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సేవా శాఖల ఉద్యోగులకు

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యంను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః అత్యవసర సర్వీసు ఉద్యోగులకు ఎన్నికల కమీషన్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు తగిన వెసులుబాటు కల్పించిందని,ఈ అవకాశాన్ని పూర్తిగా సద్విని యోగం చేసుకోవాలని హైదరాబాద్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం జి.హెచ్.ఎం.సి. పన్వర్ హాల్‌లో ఏసెన్షియల్ సర్వీసెస్ హెచ్.ఓ.డి.లతో పోస్టల్ బ్యాలెట్ పై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసెన్షియల్ సర్వీస ఏయర్ పోర్ట్ ఆథారిటీ ఆఫ్ ఇండియా,ఫుడ్ కార్పొరేషన ఆఫ్ ఇండియా,ఇండియన్ రైల్వేస్,ప్రెస్ ఇన్ ఫర్మేషన బ్యూరో,దూరదర్శన్,ఆల్ ఇండియా రేడియో,విద్యుత్ శాఖ, ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర రవాణా శాఖ, ఆహారం,పౌర సరఫరాల శాఖ,ఎస్.ఎన్.ఎ ల్., అగ్నిమాపక సేవ ఉద్యోగులు,పోల్ డే కవరేజ్‌కోసం ఈ సి ఐ ద్వారా అధికారం పొందిన మీడియా వ్యక్తులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియో గించుకునే సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే ఏసెన్షియల్ సర్వీస్ ఉద్యోగులు ఫారం -12 డి తీసుకుని ,వాటిని నింపి సంబంధిత శాఖల నోడల అధికారులద్వారా దరఖాస్తు






చేసుకోవాలన్నారు. అట్టి దరఖాస్తులను సంబంధిత శాఖల నోడల్ అధికారులు ఏప్రిల్,15లోగా సమర్పి ంచాలన్నారు. మే,3వ తేదినుంచి 8వ తేదివరకు ఉదయం 9.00గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు పోస్టల్ ఓటింగ్ కేంద్రంలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాల ఏసెన్షియల్ సర్వీసెస్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కంటోన్మెంట్ జాయింట్ సి.ఈ.ఓ. ఆకాష్,డి.ఆర్.ఓ. ఈ. వెంక టాచారి,పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి డిప్యూటీ కలెక్టర్ అర్చన,జి.హెచ్.ఎం.సి. అడిషనల్ కమీషనర్ (ఏలక్షన్స్) మంగతయారు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లో మరింత రాణించాలి

### సీఎం రేవంత్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమాజ శ్రేయస్సు కోసం యువత ముందుకు రావాలని, రాజకీయాల్లో యువత రాణించినప్పుడే రాష్ట్ర పురోగతి లభిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన యువనేత రామకృష్ణ గౌడ్ ను చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రికి కల్పించి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువనేత రామకృష్ణ గౌడ్ కు పార్టీ కండువా వేసి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## ప్రేయర్ పవర్ చర్చ్ ప్రారంభించిన

### ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



గాజులరామారం మేజర్ న్యూస్ : 125 గాజులరామారం డివిజన్ చంద్రగిరి నగర్ లో పాస్టర్ జాకబ్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ప్రేయర్ పవర్ చర్చ్ ప్రార్థన మందిరం ప్రారంభోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో నియోజకవర్గంలోని అన్ని ప్రార్థన మందిరాల అభివృద్ధికై ఎన్నో నిధులు వెచ్చించి అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఉన్నారు. అనంతరం పాస్టర్లు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు చేపట్టిన ప్రతి పనిలో ఆ యేసు ప్రభు దీవెనలు సంపూర్ణంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిషె శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, గోవర్ధన్ రెడ్డి, సుంకరి చందు ముదిరాజ్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి మహిమలు అపారం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : మతాలుకు అతీతంగా సర్వమత సామరస్యాన్ని చాటిచెప్పే రీతిలో తన ఆధ్యాత్మిక పరంపరను కొనసాగిస్తూ, సర్వకాల సర్వావస్థలయందు భక్తులకు తన బోధనలతో సన్మార్గాన్ని చూపిన సద్గురు సాయినాధుడు అని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. గురువారం 132 జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీలోని శ్రీ సాయి సహిత హనుమాన్, శివలింగ దేవాలయంలో నిర్వహించిన సాయిబాబా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగధర్మాన్ని కాపాడడంలో సామాన్య మానవుల రూపంలో సంచరిస్తూ ఉత్తమ కార్యాలతో ఆశ్రీత జనులకు సద్గతిని సంప్రాప్తింప చేసేది సాయిబాబాయేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, కాలే నాగేష్, కాలే గణేష్, ఎల్లా గౌడ్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శారదానగర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల కోరిక మేరకు గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీలో పర్యటించి కమ్యూనిటీ హాల్ పై భాగంలో వెల్ఫేర్ అసోసియేషన్ వారి కోసం నూతనంగా నిర్మించిన అదనపు స్లాబ్ పనులను పరిశీలించారు. సీనియర్ సిటిజన్స్ కోసం కింది అంతస్తులో అదనపు వసతులు కల్పించాలని, అలాగే గ్రంథాలయం కూడా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. కాలనీ ఫేస్-2 పార్క్ ప్రహరీ ఎత్తు తగ్గడం వల్ల అందులో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, పార్క్ ప్రహరీ ఎత్తు పెంచి గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 98 లక్షల రూపాయల వ్యయంతో అదనపు అంతస్తు నిర్మించడం జరిగిందన్నారు. కాలనీ వాసుల కోరిక మేరకు సాధ్యమైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, కాలనీ వాసులు నర్సింహ్మారావు, సుబ్బారెడ్డి, సుధాకర్, ఇందిరా, అరుణ, శ్రీనివాసరావు, రాఖీగౌడ్, సీనియర్ సిటిజన్స్ హనుమంతరావు, కొప్పోలు జగన్నాదరావు తదితరులు పాల్గొన్నారు.



సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నవీన్ యాదవ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రంజాన్ మాసంలో ఎంతో పవిత్రతో, నిష్టతో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నవీన్ యాదవ్ అన్నారు. గురువారం ఐడిపిఎల్ డివిజన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాపా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులతో ఇలా ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, మత సామరస్యానికి ఇది ప్రతీక అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి, రాష్ట్రంలోని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపింది. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు పట్నం రినేష్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్, మోహన్, రూపేష్, సాయి, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



### ఇంగ్లీషు లెర్నర్స్‌కు ఉన్నత విద్యలో ఉన్న అడ్డంకులను

## డుయోలింగో ఇంగ్లీష్ టెస్ట్ తగ్గిస్తుంది

**- అత్యధికంగా డీఈటీ పరీక్ష రాసే నగరంగా హైదరాబాద్**



హైదరాబాద్, ఏప్రిల్ 2024: ఇంగ్లీషు లెర్నర్స్ కు ఉన్నత విద్యలో ఉన్న అడ్డంకులను 'డ్యుయోలింగో ఇంగ్లిష్ టెస్ట్" తగ్గిస్తుందని డ్యుయోలింగో ఇంగ్లిష్ టెస్ట్ మార్కెట్ లీడ్ (ఇండియా) తారా కపూర్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భారతదేశంలో అత్యధికంగా డీఈటీ పరీక్ష రాసే నగరంగా హైదరాబాద్ నిలిచిందన్నారు. ఉన్నత విద్య డైనమిక్ ల్యాండ్‌స్కేప్‌లో ప్రావీణ్యత పరీక్ష తప్పనిసరి అన్నారు. డుయోలింగో ఇంగ్లీష్ టెస్ట్ (డీఈటీ) ఈ విషయంలో ముందంజలో ఉందన్నారు. ఇది ఆంగ్ల భాషను మూల్యాంకనం చేయడంలో ముందుందన్నారు. అడ్వాన్స్‌డ్ అసెస్‌మెంట్ సైన్స్, హ్యూమన్ ఇన్ ది లూప్ ఏఐ మార్గదర్శకత్వంలో విద్యార్థుల ఉన్నత విద్యావకాశాల సాధనే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.డుయోలింగో ఇంగ్లీష్ టెస్ట్‌కు భారతదేశం అతిపెద్ద మార్కెట్‌గా ఉందన్నారు. వ్యాపారం, కంప్యూటర్ సైన్స్, గణితం, ఇంజినీరింగ్ వంటి రంగాలలో గ్రాడ్యుయేట్ డిగ్రీలను అభ్యసించాలి అనుకున్న అత్యధిక సంఖ్యలో టెస్ట్–టేకర్లతో భారతదేశం డీఈటీకి అతిపెద్ద మార్కెట్‌గా ఉందని తెలిపారు. భారతదేశంలోని విద్యార్థులు 2023లో 83 దేశాలలో ప్రోగ్రామ్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఇది తొమ్మిది శాతం పెరిగిందని చెప్పారు. అంతర్జాతీయ విద్యా అవకాశాల కోసం.. ముఖ్యంగా యునైటెడ్ స్టేట్స్ ఉచ్చారణ డిమాండ్‌ను ప్రతిబింబిస్తూ డీఈటీ పరీక్ష రాసేవారి కోసం హైదరాబాద్ అగ్రశ్రేణి నగరంగా ఉద్భవించిందన్నారు. డీఈటీ ప్రభావం పట్టణ కేంద్రాలకు మించి విస్తరించిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో సహా చిన్న నగరాలు, పట్టణాలలోని విద్యార్థులను చేరుకుంటుందని తెలిపారు. డీఈటీ పరీక్ష రాసే మొదటి 25నగరాల్లో ఏడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్నాయన్నారు. వరంగల్, నెల్లూరు, ఖమ్మం ఈ జాబితాలో ఉన్నాయని చెప్పారు. సంప్రదాయ పరీక్ష కేంద్రం మోడల్ నుంచి ఇంగ్లీష్ ప్రావీణ్యత పరీక్షలను తీసుకోగల విధానానికి అంతరాయం కలిగించడం ద్వారా వేలాది మంది పరీక్ష రాసే వారికి అవకాశాలను అన్‌లాక్ చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ విద్య కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో హైదరాబాద్ నుంచి మాత్రమే కాకుండా చిన్న నగరాలు, పట్టణాల నుంచి ఈ టెస్ట్ ‌వ్రాస్తున్న విద్యార్థులను చాలా ఎక్కువ సంఖ్యలో చూస్తున్నామన్నారు. డీఈటీకి డిమాండ్ పెరుగుతుందన్నారు. వందకు పైగా దేశాలలో ఐదు వేలకు పైగా ప్రోగ్రామ్‌లకు ఈ టెస్ట్ అమోదించబడిందన్నారు.

## మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు లోక్‌సభ ఏన్నికలను పురస్కరించుకుని ముందు జాగ్రత్త చర్యగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి బుధవారం మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి పోలీసు అధికార,సిబ్బంది అత్యుత్తమ విధులను నిర్వహించినందుకుగాను వారికి రివార్డులను అందజేశారు. ఇటీవలే మంగళ్‌హాట్ పోలీస్ టీమ్ లేక్కకు రాని రూ. 1,50,00,000 నగదు డబ్బులను పట్టుకున్నందుకు నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా మంగళ్‌హాట్ పోలీస్ టీమ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది తగిన సూచనలు,సలహాలు ఇవ్వడమేగాక, రికార్డులను పూర్తిగా పరిశీలించారు. నగర పోలీస్ కమీషనర్ చేత రివార్డులను అందుకున్నవారిలో అసిస్టెంట్ ట్రైనీ ఆఫీసర్ శంకర్,ఛత్రీనాక ఏ.ఎస్.ఐ. సి. చంద్రశేఖర్,ఏ.ఆర్.పి.సి.పి. తరుణ్,పి.సందీప్, ఆర్.ప్రవీణ్, వీడియోగ్రాఫర్ మురళీధర్‌లు ఉన్నారు. ...

## గోపాలకృష్ణదాస్ ఉద్యోగ విరమణ



కంటోన్మెంట్ ఏసీపీ ఎం.గోపాల క్రిష్ణదాస్(ఇంజనీర్) పదవీవిరమణ చేసారు. కంటోన్మెంట్‌లో సుమారు 31యేళ్ళకు పైగా సేవలు అందించారు. 1993లో కంటోన్మెంట్ ఇంజనీరింగ్ విభాగంలో చేరారు. ఏఈ, ఏసీపీ గా సేవలు అందించారు. మంచి ప్రతిభావంతుడైన ఉన్నతోద్యోగిగా, మానవతావాదిగా అందరి మన్ననలు పొందారు. మంచి వ్యక్తిత్వం, ఆధ్యాత్మికత,సేవా భావంగల వ్యక్తిగా కంటోన్మెంట్‌లో మంచి పేరు తెచ్చుకున్నారు ఏసీపీ– ఎం.గోపాలక్రిష్ణదాస్(ఇంజనీర్)

# నివాళి



సీనియర్ జర్నలిస్టు నర్సింహారావు కుమారుడు కేసాని నితన్(22) అకాల మరణానికి సాంస్కృతిక జర్నలిస్టులు నివాళులు అర్పించారు. నర్సింహారావు కుటుంబాన్ని ఓదార్చారు. ఎంతో భవిష్యత్తు ఉన్న నితిన్ అకాల మరణం పట్ల వారు దిగ్భ్రాంతి చెందారు.నితిన్ ఆత్మకు శాంతి చేకూరాలని దైవాన్ని ప్రార్థించారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## వేగవంతమైన వినూత్న ఇవి చార్జింగ్ టెక్నాలజీ కోసం సర్వోటెక్ పవర్ సిస్టమ్స్, ఎలక్ట్రా ఈ విల భాగస్వామ్యం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్, ఈ వి ఛార్జర్లు మరియు సోలార్ సొల్యూషన్ల అభివృాద్ధిలో అగ్రగామిగా ఉందనీ భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ వెహికల్ పవర్ట్రైయిన్ సొల్యూషన్స్ కంపెనీ ఎలక్ట్రా ఈ వి ఒక ప్రకటన లో పేర్కొంది. రెండు సంస్థల ఉమ్మడి యాజమాన్యంలోని విప్లవాత్మక ఈ .వి ఛార్జర్ టెక్నాలజీ కోసం ఒక సహకారం ను ఎర్పాటు చేసుకున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గ్రౌండ్ బ్రేకింగ్ సొల్యూషన్లు సి .సి. ఎస్ 2 ఛార్జింగ్ నెట్వర్క్ నుండి ఏదైనా జి బి/ టి భారత్ డిసి 001 వాహనం యొక్క వేగవంతమైన డి సి ఛార్జింగ్ను చిన్న అదనవు గాడ్జెట్ని ఉపయోగించి కనెక్టర్ను జోడించడం ద్వారా ప్రారంభిస్తాయి. ఈ అవసరాన్ని ఎలక్ట్రా ఈ .వి వారి ఓ .ఈ.ఎం మరియు ఫ్లీట్ కస్టమర్లకు అందిస్తోంది. ఈ ఆవిష్కరణ అతుకులు లేని ఛార్జింగ్ అనుకూలతకు మార్గం సుగమం చేస్తుంది, ఖరీదైన డ్యూయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విస్తరణ అవసరాన్ని తొలగిస్తుంది మరియు జీ బి/టి భారత్ డి సి 001 ప్రోటోకాల్పై ఆధారపడే ప్రయాణీకుల సేవలు మరియు వాణిజ్య వాహనాలు రెండింటికీ ప్రయోజనం చేకూరుస్తుంది. సుస్థిరత కోసం మా దార్శనికతను పంచుకునే ఎలక్ట్రా అనే కంపెనీతో భాగస్వామి అయినందుకు మేము సంతోషిస్తున్నాము అని ఇరు సంస్థల ప్రతినిదులు తెలిపారు . అందుబాటులో ఉన్న ఇ–మొబిలిటీ భవిష్యత్తు, అని సర్వోటెక్ పవర్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ అరుణ్ హండా అన్నారు.

## 30 సంవత్సరాల గా సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో , సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డులు



హైదరాబాద్, మేజర్ న్యూస్: సూచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు చంద్రబోస్ ఆస్కార్ అవార్డు గ్రహీత, టాలీవుడ్ గీత రచయిత గాయకుడు, డా. జి. సతీష్ రెడ్డి ,రక్షా మంత్రికి మాజీ సైంటిఫిక్ అడ్వైజర్, సెక్రటరీ డిడి (ఆర్ అండ్ డి),ఛైర్మన్ డిఆర్డిఓ ఈచ్.ఈ నికోలాయ్ ప్రిస్టోవ్ యాంకోవ్, భారతదేశానికి రిపబ్లిక్ ఆఫ్ బల్గేరియా అంబాసిడర్ అసాధారణ, ప్లీనిపోటెన్షియరీ పాల్గొని అవార్డులు అందచేశారు.ప్రముఖ సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 31వ సర్ సివి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. 1500 పాఠశాలల నుండి1,00,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు .దేశ వ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 31వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 16 మంది గోల్డ్ మెడల్స్, 16 మంది ర్యాంకేర్స్ 396 డిస్ట్రిక్ ర్యాంకేర్స్, 8 మంది కి చిత్రాలయా పురస్కార్ అవార్డ్స్,8 మందికి గురు బ్రహ్మ అవార్డ్స్, రాష్ట్రా స్థాయి మెడల్స్ జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చిన యువ టాలెంట్ విద్యార్థులకు సత్యసాయి నిగమాగమంలో అవార్డులు ప్రదానం చేశామని సూచిరిండియా ఫౌండేషన్ నిర్వహకులు లయన్ కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నాకు గత 30సంవత్సరాలగా ఈ అవార్డ్స్ అందచేయడం చాలా సంతోషంగా ఉంది నాకు స్ఫూర్తి అబ్దుల్ కలామ్ మనం దేశానికి ఏదో ఒక విధంగా సేవా చెయాలి అన్నారు.

## సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు అనిల్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్:శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ డివిజన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, డివిజన్ గౌరవ అధ్యక్షుడు అనిల్ రెడ్డి. రామకృష్ణ గౌడ్ తన మద్దతుదారులతో గురువారం చేవెళ్ల ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజా పాలనకు ఆకర్షితుడై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు సేవ చేసేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. రానున్న ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ నియోజక వర్గంలో ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇస్తామని అన్నారు.